# చీకటి తొలగింది

రచన :
శ్రీ బెహరా ఉమా మహేశ్వర రావు.

రాజు మిత్రబృందంతో జోరుగా ఆడుతున్నాడు.

ఆట స్పీడుగా సాగుతోంది. సెలవు వస్తే చాలు మిత్రులంతా చేరి పేకాట ఆడవలసిందే. ఆరోజున గోపాలరావుగారింటిలో ఆట సాగుతుంది. గోపాలరావుగారి భార్య పురిటికి పుట్టింటికి వెళ్ళింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో తన గదిలోనే పేకాటకు అవకాశం కలిగింది. రాజు, గోపాలరావుతో బాటు అంతా చేయి కలిపి ఆడుతున్నారు. ఆదివారం, దానికి తోడు రెండో తేది. లక్ష్మీకటాక్షానికి కొదువ లేదు. మిత్రులంతా మధ్యాహ్నం భోజనం కూడ మాని పేకాటలో నిమగ్నమైపోయారు. చేతిలో పేక ముక్కలకు తోడు వ్రేళ్ళ మధ్య సిగరెట్లు కూడ. ఆ పొగ చూస్తుంటే, రైలు పొగలా సాగుతోంది గుప్ గుప్ మంటూ.

ఇంతలో రాజు ఆఫీసు అటెండరు కంగారుగా వచ్చాడు. అతడ్ని చూసి-

'ఏం! లక్ష్మణరావ్! నేను ఇక్కడ ఉన్నానని నీకెవరు చెప్పారు?'

'ఎవరు చెప్పడమేంటి సార్? పొద్దుటి నుండి కనుక్కుంటూ ఇక్కడికి వచ్చాను సార్!'

'సరే ఏంటి విశేషం!'

'ఒక్కసారి మీరిటు వస్తే'

'ఏం వస్తే ఏంటి కొంపలంటుకుంటున్నాయా?'

'సరే పదా!' చిరాగ్గ అన్నాడు రాజు.

అటెండరు లక్ష్మణరావు, రాజు చెవిలో ఏదో నెమ్మదిగా చెప్పాడు.

'అయితే ఏం! కొంప మునిగినట్టు ఇక్కడికే వచ్చేయాలా'

'టెంపరేచరు ఎక్కువగా ఉంది బాబు!'

'మీ అమ్మగారితో చెప్పు డాక్టరుగారి దగ్గరికి తీసుకెళ్ళమని'

'తీసుకెళ్ళారు బాబు మందుల చీటి ఇచ్చారు మరి'

'సరే ఇందా! ఈ యాభై తీసుకెళ్ళి మందులు తగలేయమను'

అంటూ చిరాగ్గా అన్నాడు రాజు. 'మరో గంట్లోనే వస్తాలే' అన్నాడు.

ఆ మాటలు మిత్ర బృందం చెవిలో కూడ పడింది.

'అయితే రాజా! మిడిల్ డ్రాప్ అన్నమాట' అన్నాడు వెంకట్రావ్.

'ఆట బ్రహ్మాండంగా ఉంటే మిడిల్ డ్రాప్ ఎందుకు' అని సీరియస్ గా రాజు చెప్పాడు.

'అదేం కాదు ఆటకే మిడిల్ అని అంటున్నాను' నవ్వుతూ అన్నాడు వెంకట్రావ్.

'దానికే ముందే అరగంట్లో వస్తానని చెప్పాను'

'చూడు రాజా కొంప మునిగిందేమి లేదు ఈ మధ్య అందరికి జ్వరాలే. మా పెద్దవాడికి ఈరోజు వరకు ఇంకా తగ్గలేదు' అన్నాడు. ఆటలో ఉన్న రాజుకి ఆ మాటలు చిరాకు అనిపించాయి. 'సరే! కేరిఆన్ ముక్క వెయ్ వెంకట్రావ్' అన్నాడు సీరియస్ గా. ఆట ఆడుతున్న రాజుకు మనసు మనసుగా లేదు. ఎంత వేగం ఆట కంప్లీటైతే అంత తొందరగా ఇంటికి చేరాలని

అనుకున్నాడు. ఇంతలో ఆనందరావు వచ్చాడు. మిత్రులంతా ఆనందరావుని పలకరించారు.

'ఈ రోజు ఆటకేం రాలేదు. ఏంటి అంత బిజీ!' నవ్వుతూ అడిగాడు రాజు.

'ఏంటోయ్ ఆనంద్ అంత బిజీ. ఆదివారం కూడ సద్వినియోగం చేసుకో పోతే ఎలా?' భోళాగా అన్నాడు సత్యం. వాళ్ళ మాటలకు చిన్న చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు ఆనంద్.

'అసలు విశేషం ఏంటి?' సీరియస్‌గా అడిగాడు వెంకట్రావ్.

'మా ఆవిడని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసాను' నెమ్మదిగా చెప్పాడు ఆనందరావు.

'అవున్లెట్టూ ఇది నెలలు నిండిన మంత్ కదూ!' అన్నాడు సత్యం.

'ఆఁ ఆఁ అవును'.

'ఇంతకీ డెలివరీ గాని!'...అంటూ ఆపాడు సత్యం.

'ఆఁ ఆఁ అవును...' నవ్వుతూ చెప్పాడు ఆనందరావు.

'అయితే ఆడా! మగా?' అని అడిగాడు గోపాల్రావ్.

'మగ' అని నెమ్మదిగా ఆనందరావు చెప్పాడు.

'అయితే మరి ఇంతవరకు చెప్పవేం, పార్టీ ఎప్పుడు' అని ఫ్రెండ్లీగా అడిగాడు గోపాల్రావ్.

'ఎప్పుడో ఏంటి ఇప్పుడే' అన్నాడు వెంకట్రావు,

'అవును ఇప్పుడే పదండి బార్‌కి' అంటూ మిత్రబృందం పట్టుపట్టింది.


# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స బుక్ స్టాల్సులో దొరుకును.

♦ కథాంజలి ♦

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.

# కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్ షీట్లు ప్రఖ్యాతి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు వీటికి ప్రతినిధిగా మున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజెంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారినుంచి, వారు మంచి లాభం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

: తయారించువారు :

# J. P. M. TEXTILES,

P. B. No. 60 :: BHAVANI - 638 301.

'అయినా ఇప్పుడు టైం ఎంతయిందని' మెల్లగా అన్నాడు ఆనందరావు.

'పది గంటలు అయింది'.

'అయితే ఈ రాత్రిప్పుడా?' ఆశ్చర్యంగా అన్నాడు ఆనందరావు.

'మరి ఇప్పుడు తప్పుకోడానికి వీల్లేదు' 'పదండి!' అంటూ పేకాట ఆపి మిత్రబృందం బార్ కి కదిలింది. రాజు వారి నుండి తప్పించుకొని ఇంటికి వెళ్దామనుకున్నాడు. సాధ్యం లేకపోయింది.

ఫ్రెండ్స్‌తో బార్ కి వెళ్ళక తప్పలేదు. గుండె లాగుతున్నట్లు అనిపించింది. మిత్రులతో కలసి వేణుగోపాల్ టాకీస్ దగ్గర బార్ కి వెళ్ళారు. పార్టీ సందడి టైం పదకొండు దాటింది. నెమ్మదిగా మిత్రులను గుడ్ బై చెప్పి రిక్షాలో కూర్చున్నాడు రాజు.

'ఏయ్ రిక్షా వేగంగా పోనీయ్, చూడు హెడ్ పోస్టాఫీసు వెనుక క్వార్టర్స్ కు పోనీయ్' అన్నాడు గాభరాతో.

'ఏం బాబు! క్వార్టర్స్ వచ్చాయ్' మెల్లగా చెప్పాడు రిక్షావాలా.

'ఇదుగో అంటూ' అయిదు రూపాయలు ఇచ్చాడు రాజు.

'చిల్లర లేదు బాబు!'

'సరే తీసుకుపో! రేపు చూసుకోవచ్చు' అన్నాడు గాభరాగా.

'గుమ్మంలోకి వెళ్ళి గోడనున్న స్విచ్ వేసి చూసాడు. తలుపుకి తాళం వేసి ఉంది. అది చూస్తు షాక్ తిన్నట్లు అనిపించింది రాజుకి'.

తనజేబు తడుముతూ తాళం చెవితీసాడు. కప్పనెమ్మదిగా తీసి తలుపుతోస్తూ ఇంట్లోకి


(6)



మీ...
వ్యవసాయానికి

RATHIKA

- మోటారులు
- పంపులు
- మోనోబ్లాక్స్‌లనే

ఉపయోగించండి.





Rathika Engineering Industries

MFRS OF: MOTORS, PUMPS & MONOBLOCKS

K. R. Puram Road, Ganapathy

Coimbatore - 641 006.

Phone : 33084

SALES BRANCH : Phone : 821670

4-2-169, Old Bhaiguda,

Secunderabad - 500 003.

వెళ్ళాడు. ఇంట్లో లైటు వేశాడు, టేబులు మీద లెటరు కనిపించింది, ఆ లెటరు చూసి తృళ్ళి పడ్డాడు. చేతులు వణుకుతున్నాయి లెటరు తీసి చూశాడు,

'నమస్తే!'

నేను మీతో కాపురానికి వచ్చి ఏడేళ్ళు అయింది. క్షమించాలి. జీవితం సాఫీగా గడచి పోతుంది అనుకున్నాను. నెల రోజుల క్రితం పోయిన, ఈ రోజు బాబుకు మరి ఇలాగే సాగితే కొద్ది రోజుల్లో...ఇంకా మోడులా నేను బ్రతక లేను. గాని ఏదో ఆశ చావడం ఇష్టం లేక మన ఊరు వెళ్తున్నాను. మీ మాట లేకుండా వెళ్తున్నాను. కేవలం మనశ్శాంతికోసం మాత్రమే...క్షమించండి...

ఇట్లు,
మీ పాదదాసి,
లత

లెటరు చూసిన రాజుకి కళ్ళు చెమ్మగిల్లాయి, తల తిరిగింది. సరే బయలు దేరాలనుకుంటే అర్థ రాత్రి దాటింది. పరుపుమీద బోర్లపడ్డాడు.

* * *

'నన్ను క్షమించు లతా'

'ఏమండీ' భోరున ఏడుస్తు దగ్గరకు చేరింది లత.

'అవును లతా!'

'మీ మాట లేకుండా' అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది.

'చూడు లతా నువ్వే నన్ను క్షమించాలి. అందుకే నేను ఉద్యోగానికి రాజీనామా చేశాను, నాకు ఇక ఆప్పాటస్ వద్దు, ఆ మిత్రులు వద్దు. మన ఊర్లోనే వ్యవసాయం చేసుకుందాం' అంటూ కన్నీరు కార్చాడు రాజు.

చేతులు కాలాక ఆకలు పట్టుకొన్నట్లయింది రాజు బ్రతుకు.

ఆంధ్రప్రదేశంలో అన్ని షాపులలోను దొరుగుచున్నది
గోపాల్ పళ్ళపొడి
